శ్రీ రామ లింగేశ్వర శతకము

13338

KISTNA.

SREE

Ramalingesa Satakam.

BY

Adidamu Soora Kavi.

THE MANJUVANI PRESS, ELLORE.

1906.

All rights reserved.] *[Price 4 Annas.*

శ్రీరస్తు.

సంస్కృతాంధ్రభాషా విశారదుఁడగు

అడిదము సూరకవిచే

రచియింపఁబడిన

శ్రీరామలింగేశశతకము.

లేఖక ప్రమాదజనితాశుద్ధయతిగణప్రాస

దోషరాహిత్యంబుగఁ

బరిష్కరింపఁబడియె

ఏలూరు

మంజువాణీ ముద్రాక్షరశాల

1906

వెల 4 అణాలు.

శ్రీరస్తు.

రామలింగేశశతకము.

సీ. శ్రీగౌరి సామేన శిరసునఁ జదలేరు
మురువైనశైల ముమ్మొనలవాలు
గుజ్జువేలుపు ముద్దుకుఱ్ఱ మిక్కిలికన్ను
పునుకు కంచంబును బూదెపూత
గిబ్బరౌతత్తడి బెబ్బులితోలును
గాలిమేపు, సూదిగములజోడు
గట్టురావిల్లును కడలిబత్తలికయు
వలమురిదాలుపు వాడితూపు

గీ. గలిగి భువనత్రయంబు రక్షణము సేయ
నభిలషించెడి నీపేర నంకితముగ
సీసశతకంబుఁ జెప్పెదఁ జిత్తగింపు
రామలింగేశ రామచంద్రపురవాస. 1

సీ. దానవత్వముగల మానిసియనిపల్కఁ
నసురవర్తనుఁ డన్న యర్థమబ్బు
ననిహితవిక్రముం డనిసన్నుతించిన
రణభీరుఁడన్న యర్థము లభించు
నలసమానాకృతి నా యస్ఫురద్రూపి
యన్న యర్థము దాన ననుసరించు

ధీరహితుండని తివిరివర్ణింప మే
ధాహీనుఁడన్న యర్థములభించు

గీ. మనుజలోకాధిపతినిఁ గీర్తనముసేయు
శబ్దములె నుతికిఁ దగఁడని చాటిచెప్ప
వేఱె వాని నుతింపంగ వేడ్కఁగలదె. రా.

సీ. తెరవాట్లుగొట్టి సత్తగువుఁ బెట్టుటకంటె
న్యాయార్జితాన్న మెంతైనఁ జాలు
తోటలునరికిన దొడ్డచావడికంటె
ననఘమైనది పంచటరుగుమేలు
బహుఘాతకుఁడు బెట్టు పాయసాన్నముకంటె
సద్వర్తనుఁడుబెట్టు జావమేలు
అందఱిఁ జెరచి వెయ్యాలు లిచ్చుటకంటెఁ
గష్టార్జితం బొక్కఁ గవ్వమేలు

గీ గర్వపడుదురు తమపాట్లు గానలేక
ప్రభువులమటంచు దుర్నయోపాయగతుల
వారివెన్నంగ నాకుత్సవంబు లేదు. రా.

సీ. మాన్యంబులీయ సమర్థుఁ డొక్కఁడు లేడు
మాన్యముల్జెరుప సామంతులంద
ఱుండినయూళ్ళ గోడెత్తఁగింపఁ డెవ్వఁడుఁ
బండిన యూళ్ళన్నఁ బ్రాధులంద
ఱిత్తఁడు పేదయటంచు నెత్తఁగింపఁ డెవ్వఁడుఁ
గలవాని సిరియెంచఁ గలరుచాల

తనయాలి చీఁకటి తప్పెన్నఁ డెవ్వఁడుఁ
బెరకాంత అంకెన్నఁ బెద్దలంద
గీ. ఇట్టి దుష్టుల కధికార మిచ్చినట్టి
ప్రభువు ననవలెఁగాక దుర్నయుల ననఁగ
నేమిపనియున్నయది సత్కవీంద్రులకును. రా 4

సీ. మలవతీలను ప్రజల్ మాపంగవచ్చును
వర్షంబుఁ గురిపింప వశముగాదు
కలవానిచే దండుగలు గొనవచ్చును
ధనహీనుఁ బ్రోవంగఁ దరముగాదు
పందులఁ బొడుపింపఁ బరుగులెత్తఁగవచ్చుఁ
బులులను శిక్షింపఁ బోవరాదు
బలముచాలనివాని భంగింపఁగావచ్చుఁ
జేవఁగల్గినవానిఁ జెనకరాదు
గీ. పాసమార్జించుటకుఁగాక ప్రాభవంబు
ప్రజలయాపదఁ బాప నోపదుగదయ్య
నీకటాక్షప్రసాదంబు లేకయున్న. రా

సీ. సామంతు నాజ్ఞప్తి సలుపఁ డొకండును
ప్రజల నేరము లెన్నఁ బరుగులెత్తుఁ
గోఁటలు నరికిన దోస మెన్నఁ డొకండు
నడవిఁ గొట్టకయుండ నాజ్ఞ వెట్టు
సగవిఁ గొర్నించిన సాటివచింపఁడు
తుప్పఁ గొట్టినవాని దోస మెన్ను
నమ్మఁ గొల్చినవాని న్యాయ మెన్నఁ డొకండుఁ

దప్పఁ గొల్చినవాని నొప్పఁ జెప్ప

గీ. నిట్టి పెద్దలకధికార మిచ్చినట్టి
రాజు ననవలెఁ గాక దుర్నయులననఁగ
నేమిపనియున్నయది సత్కవీంద్రులకును. రా

సీ. ఆక్రమింపఁగవచ్చు నన్యరాష్ట్రంబులు
ప్రజలనంపటి బాధపరుపవచ్చు
నన్యాయమున విత్త మార్జింపఁగావచ్చు
విభవంబు పెంపు గావింపవచ్చు
మిత్రాధికారంబు మీటివేయఁగవచ్చు
సుహితోపకారంబు మరువవచ్చు
నొకమాటవల్ల వేలొకటి సేయఁగవచ్చు
సంపదున్నతికి గర్వింపవచ్చు

గీ. నాయు వధికంబుగాఁ గూర్ప నలవియగునె
దుర్నయులు మీఁదెఱుంగక త్రుళ్ళిత్రుళ్ళి
యిహపరములకు వెలియౌదు రింతెకాక. రా 7

సీ. మేలు చేసినయట్టి మిత్రునిఁ బడఁగొట్టి
పెద్దకిరీటంబుఁ బెట్ట నేల
తన ప్రాపుఁగోరు భూధవుని కెగ్గొనరించి
గంధసింధురములఁ గట్ట నేల
తనుగొల్చు బంట్ల జీతములు తక్కువజేసి
ఘోటకంబులు పెక్కు గూర్ప నేల
ప్రజలను పడరాని పాట్ల కగ్గముజేసి
యగ్రహారంబు లీయంగ నేల

గీ. యధికనింద్యల కొడిగట్టి యలరునట్టి
నృపుని కీదృశ విభవసమృద్ధు లెల్ల
శవకృతాలంకృతులుగావె చర్చ సేయ రా 8

సీ. మానంబుఁ దాల్చుట మన విచ్ఛగింపమి
గడిపి వేయుట లోభకారణంబు
దర్శనం బీయమి తప్పనైపకయున్కి
నెడమోముఁ బెట్టుట ప్రియములేమి
గర్వంబుఁ దెల్పుట కార్యాంతరాసక్తి
సమయము గాదంట జరుపు నేర్పు
సగయుదు మన్న రంధ్రాన్వేషణాసక్తి
యతివినయంబు ధౌర్త్యంబుఁ దెలుపు
గీ. నిట్టి ప్రభుదుర్నయపు జేష్ట లెఱుఁగలేక
వెంబడించెడి వాఁడెపో వెఱ్ఱివాఁడు
దాని కొడఁబడఁ డింగితజ్ఞానశాలి రా 9

సీ. పదుగురుఁ గోతివెంబడి సంచరింపరే
వాహకుల్లేరె శవంబునకును
గంగిరెద్దుకులేవె ఘనతూర్యరావముల్
కలిమిగల్గదె వారకామినులకుఁ
బులి గోవుఁ జంపి నక్కలను బోషింపదే
స్థూలకాయములేదె దున్నలకును
బుప్పిపంటికిలేదె పుట్టంబుఁ జుట్టుట
వేణుధరుం డెద్దు వెంటరాఁడె
గీ. న్యాయపద్ధతి నడువని యవనిపతికి

నెన్ని చిన్నెలు గలిగిన నెందుకో అకట
అంతమునఁ జూడవలయు నా యయ్యసుఖము. రా

సీ. కుమతియుఁ జుట్టంబుఁ గొండెగాఁడు ప్రియుండు
కరుణావిహీనుఁడు కార్యదక్షుఁ
డొరులసంపద కోర్వకుండెడు ప్రతినిష్ఠ
క్రత్వనుష్ఠానంబు కపటచింత
దుర్బలహరణంబు దోశ్శక్తికిఫలంబు
కృత మెఱుంగకయున్కి కీర్తిగరిమ
ప్రజలగోడాలకింపమియు ప్రాభవచిహ్న
దబ్బరలాడుట తగవు నేర్పు

గీ. పాపభీరుఁడుగాని భూపాలునకును
నిట్టి నృపు నాశ్రయించిన నేమిగలదు
ధార్మికస్థలి యాచనదగ్ధమగును. రా

సీ. కొండెంబువానికిఁ గొనచెవి ముత్తెంబు
నగ్ధాతుఁడము వాని హారయష్టి
యనృతోక్తి వాని జిహ్వారంగనర్తకి
ఘాతుకత్వము వానికూతకోల
ముష్కరత్వము వాని ముంగొంగు బంగారు
కుహానోద్యమము వాని గోడబారు
కూటసాక్ష్యము వాఁడు కూర్చుండుగద్దె చూ
పోపమి వానికి నోరుగుబిళ్ళ

గీ. పాపభీరుండుగాని భూపాలునకును
నిట్టి నృపు నాశ్రయించిన నేమిగలదు

ధాత్రికస్థలి యాచనదగ్ధమగును. రా 12

సీ. ఆపన్నరక్ష సేయఁడుగాని సజ్జన
పీడనం బొనరింపఁ బిడుగుతునక
నయశాస్త్రగరిమ పూనఁడుగాని దుర్న్యయ
వ్యాపారమునకు సిద్ధాంతవేత్త
కాసైనఁ దనసొమ్ముఁ గర్చు సేయఁడుగాని
పరుల సొమ్ము హరింప బ్రహ్మకాయ
కలనైన సత్యంబుఁ బలుకనోపఁడుగాని
యనృతంబులాడ సహస్రముఖుఁడు

గీ. అనుచుఁ దనదు చరిత్రంబు లవనిజనులు
నిందసేయఁగఁ బ్రదుకు దుర్నీతినృపుని
వైభవం బొరయని మెచ్చువాఁడె జడుఁడు. రా 13

సీ. తనతల్లిచోటను దప్పనటించిన
దురితాత్మునకు గురుద్రోహమెంత
కొంకొకింతయులేక గురుని కెగ్గొనరించు
కఠినాత్మునకుఁ గృతఘ్నత్వమెంత
కృతమెఱుంగని మహాకిల్బిషాయత్తచి
త్తునకు మిత్రద్రోహ మనఁగనెంత
పరమమిత్రుల బాధ పరచు దుర్న్యయునకుఁ
బ్రజలనందఱి బాధపరచుటెంత

గీ. యనుచుఁ దనదుచరిత్రంబు లవనిజనులు
నిందసేయంగ బ్రదుకు దుర్నీతినృపుని
వైభవం బొర యని మెచ్చువాఁడెజడుఁడు. రా 14

సీ. కడువింతయగు స్థూలకాయంబు గలుగుట
చిత్రభూషాంబర స్థితినలరుట
తూర్యవాదంబులతోఁ జనుదెంచుట
వాలవ్యజన సమావాప్తిఁ గనుట
శృంగవేత్రోద్ధతిఁ జొరఁగరాకుండుట
మాపకుల్పదుగురు చుట్టికొనుట
స్వనియంత వాద్యంబు విని తలయూచుట
మౌనముద్రవహించు మతముఁ గనుట

గీ. గంగిరెద్దుకు మూర్ఖభూకాంతునకును
భేదమించుకయును గానుపించ దట్టి
ప్రభువు వేఁడినసత్కవిపటిమ చెడదె రా

సీ. తలకొనిపొదుపా తలఁ దన్నఁగాఁ జూచు
మిహిరబింబమునైన మ్రింగఁజూచు
దిగ్దంతితోనైన దీకొనంగనుజూచు
బెబ్బులితోనైనఁ బెనఁగఁజూచు
జలరాశినైనను జంగఁజాచఁగఁజూచు
నాకసంబును గేలనంటఁజూచుఁ
గాలాహినోటను గాలువెట్టఁగఁజూచు
యముతోసమరమున కరుగఁజూచు

గీ. నెదురిసత్త్వంబుఁ దనసత్త్వ మెఱుఁగలేక
పరుగులెత్తు దురాశ దుష్పార్థివుండు
దానికి ఫలంబు మూలతోహానిసుమ్ము రా

సీ. సారమేయం బుట్టి చేరఁదెంపునుగాని

పడకుండఁ బట్టునే పాలకుండ
కోతి కొబ్బరికాయ కొనకెక్కి పడఁద్రోయు
దానిజలంబులు ద్రావఁగలదె
ముదుసలి పెండ్లాడి ముదితయవ్వనము వ్య
ర్థము జేయుఁగాకేమి తనకుఁ గలిగెఁ
గాకిముంగర నోరఁ గరచి డొంకలపాలు
గావించుఁ గాకేమి గలుగుఁ దనకుఁ
గీ. జెడ్డనృపుఁ డొరులసంపదఁ జెరచుఁ గాని
తనకు ఫలమేమి గలుగును తథ్యమరయ
నిందమాత్రంబు దానికి నిల్చు జగతి. రా 17
సీ. చిక్కిన పసుమేను జించఁ జూచునుగాక
బలిసినపసరంబుపైకిఁ బోదు
నక్క పీనుంగుల డొక్కఁ జించును గాని
బ్రదికిన జంతువుపైకిఁ బోదు
తెలనైనచోటను దొలుచును నుసిపుర్వు
చేవగల్గినచోటఁ జేరలేదు
పుంటిమీఁదను నీఁగ గంటువెట్టునుగాని
గట్టిసెమ్మెనిపై గదియలేదు
గీ. బీదలను దుష్ప్రభుఁడు బాధపెట్టుగాని
చేవగలవారిచెంతకుఁ జేరలేదు
సింహము మదేభకుంభము ల్చించఁజూచు రా 18
సీ. పరకాంతఁబట్ట నుపాయంబుగల్గదే
రులనిందకు భయపడుటగాక

బలమున్న దుర్బలుఁ బరిభవింపఁగరాదె
పాపంబునకు స్రుక్కఁ బడుటగాక
కలిమి గల్గినవాఁడు గర్వింపఁగారాదె
యది తొలంగ హసింతు రనుటగాక
యధికారమున్న వాఁడాక్రమింపఁగరాదె
యది సన్నపడ దక్కు దనుటగాక
గీ. దుర్నయులు మీఁదెఱుంగక దుండగమునఁ
గార్యమును మించఁజేసి తత్కార్యభరము
లనుభవింపుదు రాయువు జనినవెనుక. రా

సీ. ఒకటిగల్గఁబదింటి కూహాగావించును
పదిగల్గనూటికిఁ బాలుపడును
నూరుగల్గినఁ బదినూర్ల కపేక్షించు
వేయిగల్గినఁ బదివేలుగోరు
నయుతంబు గల్గిన నాశించులక్షకు
లక్షగల్గినఁ బదిలక్షలకును
పాటివెట్టుచునుండుఁ బదిలక్షలబ్బినఁ
గోటి కావలెనని కోర్కెసేయుఁ
గీ. జాలునని యెంతగల్గిన స్వాంతమునను
సంతసిలఁడుగదా ధనాశానిమగ్నుఁ
డాశ విడువకయున్న సౌఖ్యంబు గలదె. రా

సీ. ప్రాభవంబున్నఁ బాపభయంబు లేకున్నఁ
బ్రజలనేగతి బాధపఱపరాదు
ధనలోభమున్న నిందకు భయంపడకున్నఁ

గావింపఁడే యెంతకార్యమైన
దయలేకయున్న సంతానబాహుళ్యమైన
నొనరింపరాని కీడొకటిగలదె
ముష్కరత్వంబున్న మూర్ఖసంగతియున్నఁ
బాల్పడఁడే యెంతపనికినైనఁ

గీ. గాఁగల విపత్తికిభయంబు గదురకున్నఁ
గాదనెడివారులేకున్న ఖలన్నృపుండు
కానిపనికెంతకైన సన్నగ్గంబుగాఁడె రా

సీ. జలధివేష్టిత మహీచక్రమేలెడిరాజు
వెంటఁ జేరెడుభూమి గొంటుబోడు
కొండంతధనరాశిఁ గూర్చు సంపన్నుండు
వెంటఁ గాసొకటైనఁ గొంటుబోడు
బహుధాన్యరాసు లుపార్జించు నాతండు
వెంట నొకటెడుకొల్చు గొంటుబోడు
బహుమూల్యవస్త్ర సంపాదకుం డగువాఁడు
వెంట వ్రేలెడుగుడ్డ గొంటుబోడు

గీ. ఇన్నియు నెఱింగి దుర్నయుం డెందుకొఱకు
త్యాగభోగంబు లుడిగి లుబ్ధతవహించు
వాని జన్మంబు జన్మమే వసుధలోన. రా

సీ. జంగాలపాలు దేవాంగులవిత్తంబు
కాపువిత్తము పంబకానిపాలు
బలిజీలవిత్తంబు పట్టెదాసరిపాలు
గొల్లవిత్తము పిచ్చుగుంటపాలు

వ్యాపారివిత్తంబు వారకాంతలపాలు
కల్జువిత్తము రుంజకానిపాలు
పరజాలపా ల్మిష్టకరణాలసొమ్ము ఘూ
ర్జరులవిత్తంబు తస్కరులపాలు

గీ. కవుల కీఁగలజాతి యొక్కటియులేదు
వితరణము వైశ్యులకుఁ బెండ్లివేళఁ గలదు
కొంగుపరచిరి నృపతు లా కూటికొఱకు రా

సీ. తమరు దానము సేయఁ దలపోయరేకదా
పరులదానంబు సైపంగలేరు
తమరుసత్యమువల్కఁ దలపోయరేకదా
పరులసూనృతము సైపంగలేరు
తమరుసజ్జనగోష్ఠి తలపోయరేకదా
పరులసద్గోష్ఠి సైపంగలేరు
తమరుసద్వ్రతనిష్ఠఁ దలపోయరేకదా
పరులసద్వ్రతము సైపంగలేరు

గీ. దుర్నయులు వారిగుణములు త్రోయరాదు
దానికిఫలంబు యమసన్నిధానమునను
దేటపడుఁగాక యొరులకుఁ దెలియవశమె రా

సీ నోరువాడైన బూతే రచింపఁగఁజూచు
ధనము పెంపైన మత్తతవహించుఁ
గులరూపసంపద గలిగిన గర్వించు
వయసున్న పరవధూవాంఛఁ బెనగు

రామలింగేశశతకము.

బలమున్న దుర్బలుఁ బరిభవింపఁగఁ జూచు
దృఢవిద్యయున్న వాదింపఁదివురుఁ
త్యాగమించుకయున్నఁ దనుదాఁ బొగడఁ జూచు
మణిహామబ్బిన నూరుమూపఁ జూచు

గీ. దుర్నయులు వారిగుణములు త్రోయరాదు
దానికిఫలంబు యమసన్నిధానమునను
దేటపడుఁగాక యొరులకుఁ దెలియవశమె. రా

సీ. అచ్చన్నవానియి ల్లరికట్టఁగాఁ జూచుఁ
దానీయమోచిన దడ్డు జూపు
నలుసైనవాని యిల్లాక్రమింపఁగఁ జూచుఁ
దనకుగడ్డైనఁ బాదములువట్టు
నణువుఁగావించుఁ గొండంతైనఁ దనతప్పు
గోరంతయొరుతప్పు కొండసేయు
బంధులకిడఁడంచుఁ బరునిదూషింతురు
తనయిల్లుఁ జొచ్చినఁ దడకవెట్టు

గీ. దుర్నయులు వారిగుణములు ద్రోయరాదు
దానికిఫలంబు యమసన్నిధానమునను
దేటపడుఁగాని యొరులకుఁ దెలియవశమె రా

సీ ఖరశాబమునకుఁ జక్కని జవ్వనముభంగి
సారమేయమున కాజ్యంబుభంగి
జారచోరాళికిఁ జంద్రోదయముభంగిఁ
గౌశికంబునకు భాస్కరునిభంగి

రోగికి మలయమారుతము చందంబున
గాలిమేపరికి సుగంధిభంగి
వెలిచవుల్ మరగిన వెలఁదికిఁ బతిభంగి
గళితదంతునకు శష్కులికభంగి
గీ. షండునకు లేఁతప్రాయంపు సకియభంగి
వాయసమునకుఁ గోకిలస్వనముభంగి
దుష్టునకు సజ్జనుండు హితుండుగాఁడు. రా
సీ. మలయభూధర పవమాన మల్పంబయ్యె
జంఝానిలముకన్న సౌఖ్యకరము
చెలమలోపలిజలం బలఁతియైయుండియు
శరధితోయముకన్న శర్మదంబు
అలఁతియయ్యె విపంచికామంజులధ్వని
భేరీరవముకన్నఁ బ్రియకరంబు
కొంచెమయ్యె సువర్ణకుసుమంబు పృథుకర్ణి
కారంబుకన్న సౌఖ్యప్రదంబు
గుణముగలవాని సంపద కొంచెమయ్యు
నర్థజనులకుఁ బ్రియకరం బగుచునుండు
నెంతసిరియున్న ఫలమేమి యెడ్డెలకును. రా
సీ. కందిరీఁగలపట్టుఁ గదిపి రేపఁగవచ్చుఁ
దప్పించుకోరాదు దానిపోటుఁ
జెట్లలో బెబ్బులిఁ జెణకిరావచ్చును
దప్పించుకోరాదు దానికాటుఁ
బరచునశ్వముఁ దోఁకఁ బట్టి యీడ్వఁగవచ్చుఁ

రామలింగేశశతకము

దప్పించుకోరాదు దానితాపుఁ
గాక చేఁబోరుగిల్లుఁ గాల్చి రావచ్చును
తనయిల్లుఁ గాచుకో తరముగాదు

సీ. దుర్నయములు మీఁదెఱుంగక దుండగమునఁ
గార్యములు మించఁ జేసి తత్కార్యఫలము
లనుభవింపుదు రాయువు జనినవెనుక. రా

సీ. కన్నంబుఁ ద్రవ్వు తస్కరుఁ డింటివారికి
వాడలేదని ముంత వైచిననునె
తెరవాటు కాదు చింతింతు నే కట్టిన
బట్ట దుల్చిన మానభంగమనుచు
వలఁబడ్డ మెకము చూల్వహాయించె ననుచును
విడువంగఁ జూచునే వేటకాడు
జారుండు పరకాంత శయ్యపైఁ దారిచి
వావిగాదనిపల్కి వదలిచనునె

గీ. యాత్మజను గుత్తదాకల కమ్మునాతఁ
పెరణము లొసంగఁ జూచునే యల్లునకును
నెఱుఁగ రింతియకాక పరేంగితంబు రా

సీ. గోముఖవ్యాఘ్రంబుఁ గూరలోనిదునాభి
కప్పనూతెలుగూయు కాలభుజగ
మెఱలోనిగాలము నేటిలోపలగుమి
పైఁబూరిగ్రమ్మిన పాడునూయి
పైఁబండ్లుగలిగి లోపలఁ బుచ్చుతరుశాఖ
గొంగళీమూల దాకొలుపురాయి

చోర నేమరించి ముంచుమహాప్రవాహంబు
కునుకువట్టినఁ జుట్టుకొనుదవాగ్ని

గీ. దుర్జనుఁడు వానినమ్మినఁ దొడరకున్నె
హానియెటువంటివానికి నైనజగతిఁ
దలదడిపి బాసజేసినఁ దగదునమ్మ. రా

సీ. మితభాషియగువాని మిండగీఁడనిపల్కు
జడుఁడంచువచియించు శాంతిపరుని
సంగవిరక్తుఁ బుంస్త్వములేనివాఁడను
నబహుళాశనుని రోగార్తుఁడనును
కరుణాసమగ్రు విక్రమహీనుఁడనిపల్కు
దానశీలుని వేషధారి యనును
అవలేపరహితు విద్యాహీనుఁడనిపల్కు
తెలియనివాఁడనుదీర్ఘదర్శిఁ

గీ. బనికిమాలినవాఁడను బాపభీరుఁ
బుడమి నెవ్వరు పొగడికఁ బొందఁగలరు
దుర్జనునిచేత నెంత సాధుత్వమున్న. రా

సీ. కోతికి జల్తారు కుళ్ళాయియేటికి
విరజాజి పూదండ విధవకేల
ముక్కిడితొత్తుకు ముత్యంపునత్తేల
యద్దమేటికిని జాత్యంధునకును
మాచకమ్మకునేల మౌక్తికహారంబు
క్రూరచిత్తునకు సద్గోష్ఠియేల

రామలింగేశశతకము.

రంకుబోతునకు సద్వ్రతనిష్ఠ లేటికి
వావియేమిటికి దుర్వర్తనునకు

గీ. మాటనిలకడ సుంకరమోటకేల
చెవిటివానికి సత్కథాశ్రవణమేల
సరసకవితారసంబు ముష్కరునికేల. రా

సీ. కోతికి జల్తారు కుళ్ళాయిఁ బెట్టిన
గోళ్ళవ్రక్కలుజేసి కుప్పలిడును
కుక్కసందలములోఁ గూర్చుండఁ బెట్టిన
సెంగిలాకులుజూచి యిలకునురుకు
దొడ్డపుట్టంబుఁ దొత్తుకుఁ గట్టఁ బెట్టిన
నది పేడమరకల కగ్గపరచుఁ
జెడిసెను మృదుశయ్యఁ జేర్చిన విడిచిబల్
సెంటగుట్టలఁ బవ్వళింపఁ జూచు

గీ. హీనజాతికి నధికారమిచ్చెనేని
హీనవర్తనమునఁ జరియించుఁగాని
పూనుకొని పెద్దపోకలు బోవఁగలఁడె. రా

సీ. కోవెలరొదసేయఁ గూయదే కాకంబు
దంతివచ్చినబాట దుంతరాదె
పొగడపూఁదొడిగినఁ బూయదే మోదుగ
పాలపండిన వేముపండకున్నె
శివుఁడునర్తింప నాడవె పిశాచంబులు
నడువదె రాయంచ నడువబకము

దొరదాల్చురవణముల్ తొడగఁడెభృత్యుండు
కొండికిఁబ్రాయఁడే గురుఁడుబ్రాయ

గీ. దొడ్డవాఁడు కవిత్వంబుఁ దొడరిచెప్ప
నల్పుడు కవిత్వమురచింప నభిలషించు
వారివారింపఁ బనియేమి వరకవులకు. రా

సీ. ఒడ్లపైఁబాఱుచు నుండిననది పెంపు
దూలిపోవును స్వల్పకాలమునను
గట్టుపైఁబొరలంగ గట్టుతటాకంబు
నిముసమాత్రంబైన నిలువలేదు
పెక్కుగాఁగఁ బెరిగి క్రిక్కిరిసినవనంబు
దవవహ్ని జరియించి దగ్ధమగును
అధికారమత్తత యత్యుచ్ఛ్రయంబైన
నదిశీఘ్రముననె పెంపణఁగిపోవుఁ

గీ. బాసకర్తుఁడు గావించు బాధకడలి
యవధిలేదని కృశియింతు రవనిజనులు
తెలియఁబడవె సుయోధనాదుల చరితలు రా

సీ. కదలునే యీఁగ ఱెక్కలగాడ్పున సురాద్రి
యింకిపోవునె యనావృష్టి జలధి
తొలఁగునే తమము ఖద్యోతజృంభణమున
నారునే చులుకోదకాప్తిదవము
పొగచే బంధింపఁబడునె మత్తేభంబు
కట్టచే నిలుచునే గాంగఝరము

గొడ్డళ్ళ బయలాయె ఘోరకాంతారంబు
చెదలుగ్రమ్మిన చేవశిథిలమాయె
గీ. యెదురిసత్త్వంబుఁ దనుసత్త్వ మెఱుఁగలేక
పలుకుదురు పెద్దపలుకులు తులువజనులు
తోలఁగఁ ద్రోయంగ వశమాయె దొడ్డవాని. రా

సీ. చోరజారులకును సుఖముగల్గదటంచు
నుదయింపకుండునే యుష్ణకరుఁడు
వెనుకఁబట్టునె రాజవీధిఁ జరించుచోఁ
గుక్కకూతకు భద్రకుంజరంబు
తీతువ చెలరేగి దిక్కుల రొదసేయ
సంచరింపకయున్నె సాళువంబు
నక్కలన్నియుఁగూడి యొక్కపెట్ట మొరంగ
ధాటిసేయకయున్నె మేటిమెకము
గీ. కుమతులయినట్టివారికిఁ గొందలికిని
హితవు గాకుండునని సత్కవీశ్వరుండు
వేఁడకుండునె ధరణిఁ బృథ్వీతలేంద్రు. రా

సీ. తనతల్లి శిశువుల తలద్రుంచివైచిన
చెడుముండ యనుచు వచింపరాదె
తనతండ్రి పరులవిత్తము ప్రమోషించిన
నన్యాయవర్తనుం డనఁగరాదె
తనదేశికుఁడు పరదారసంగ మొనర్పఁ
బాపకర్ముండని పలుకరాదె

తనరాజు జగదుపద్రవకారియైనను
　　　　క్రూరాత్ముఁడనుచు వాక్రుచ్చరాదె

గీ. ఇట్టిపలుకులు తప్పగా నెన్నునట్టి
కుటిలచిత్తుల గర్వంబుఁ గొంచెపరుప
నీవెకా కన్యులకు శక్యమే వచింప రా

సీ. నెక్కొను విష్ణుసన్నిధికేఁగఁ గల్గిన
　　　　నమృతాంబునిధి నోలలాడుసుఖము
నెలకొను నింద్రు సన్నిధికేఁగఁగల్గిన
　　　　భవ్యరంభానాట్య పాటవంబు
కల్గఁగదా కామగమనంబు గల్గిన
　　　　ద్వీపాంతరసువస్తు వీక్షణంబు
సమకూరుఁ బాదుషా సముఖంబుగల్గినఁ
　　　　బృథుతర మానసాభీష్టసిద్ధి

గీ. సాధనం బూహసేయక సాధ్యవస్తు
లాభమెనయంగ నాత్మఁ దలంతురేల
జాల్ములది యింగితజ్ఞానసరణిగాదు. రా

సీ. ఆశకు ముదిమియు నర్థికి సౌఖ్యంబు
　　　　ధనపరాయణునకు ధర్మచింత
కఠినమానవునకుఁ గరుణాపరత్వంబు
　　　　వెట్టిమానిసికి వివేకగరిమ
యల్పవిద్యునకు నహంకారశూన్యత
　　　　జారకామినికి లజ్జాభరంబు

బహుజనద్వేషికిఁ బరమాయు రభివృద్ధి
గ్రామపాచకునకు గౌరవంబు
గీ. తామసగుణాఢ్యునకును నుత్తమగుణంబు
పాపభీరుత సంతానబాహ్యునకును
గలుగుననువార్త గలదె లోకములయందు. రా 4

సీ. శక్తి చాలనివాఁడు సాధుత్వమువహించు
విత్తహీనుఁడు పాపవృత్తిఁదలచు
వ్యాధిపీడితుఁడు దైవతభక్తిఁ బొరలాడు
ముదిమి పాతివ్రత్యమునకుఁ జొచ్చు
నాపదఁబాపింప నన్యార్తికిఁ గృశించు
భారంబు పైఁబడ్డ బరువెఱుంగు
రమణిలేకున్న విరక్తి మంచిదయాను
తనివార మౌనివర్తనముఁ దాల్చు
గీ. నెంతవారలకైన మహీతలమున
నిట్టిభావవిరక్తుల క్షేమఫలము
తినకరుచి చోరక లోతును దెలియఁబడదె. రా 4

సీ. పసరంబు రాగైనఁ బసలగాపరితప్పు
ప్రజలు దుర్నయులైనఁ బ్రభువుతప్పు
భార్య గయ్యాళైనఁ బ్రాణనాథునితప్పు
తనయుండు ధూర్తైనఁ దండ్రితప్పు
అశ్వంబు రాగైన నారోహకునితప్పు
దంతిదుష్టైన మావంతుతప్పు

సైన్యంబు చెదరిన సైన్యనాథునితప్పు
కూఁతురు చెడుగైన మాతతప్పు

గీ ఇట్టితప్పు లెఱుంగక యిచ్చవచ్చి
నట్లుచరియించు వానికి హానివచ్చు
వాడికలుగల్గు నదినిక్క మరసిచూడ. రా

సీ తల్లిసేవించిన దైవతార్చనమేల
తండ్రిగల్గినఁ జెన్నిధానమేల
దీనరక్షణమున్నఁ దీర్థాటనంబేల
విద్యాధికతయున్న వేషమేల
పరమమిత్రుండున్న బంధువర్గంబేల
పతిభక్తిగల్గిన వ్రతములేల
రసికత్వమున్నను రత్నభూషణమేల
ఘనసాహసంబున్నఁ గవచమేల

గీ. ఇష్టసంసిద్ధిఁగన దంతి నెక్కనేల
కవితగలిగిన రాజ్యాధికారమేల
తగువినయమున్న పశ్యౌషధంబులేల. రా

సీ. జనులు నిందించిన సామ్రాజ్యమేటికి
యక్కఱ కొదవని యర్థమేల
జయము సిద్ధించని సాహసంబేటికి
సిరిలభించని రాజసేవయేల
ఆతురం బెఱుఁగని యాకారమేటికి
కోర్కెదీరని పతి కూటమేల

రామలింగేశశతకము.

వినయంబుగల్గని వితరణం బేటికి
క్షమ దొలంగినఁ దపశ్చర్యయేల

గీ. కాంత మందిరమున లేని కలిమియేల
పరుల నొప్పింప నాశ్రితోద్ధరణ మేల
కవులకీగాని దాతృత్వగరిమయేల రా

సీ. అతిసమర్థునకు సేయఁగరానిపనిలేదు
విద్యాధికునకెందు వింతలేదు
పరుషోక్తునకు నోటఁ బలుకరానిదిలేదు
సత్యసంధునకుఁ బక్షంబులేదు
హంతకారికి నితఁడాతఁ డన్నదిలేదు
దురితాత్మునకు వావివరుసలేదు
భాగ్యశాలికి లభింపని శోభనములేదు
చెడ్డవానికిరాని చేటులేదు

గీ. నేర్చితిరిగినవానికి నిందలేదు
కష్టమోర్వకయున్న సౌఖ్యంబులేదు
జ్ఞాననిధిగాకయున్న మోక్షంబులేదు రా

సీ. అర్థాతురునకుఁ గృత్యాకృత్యములు లేవు
కపిజనంబుల కెఱుంగనిది లేదు
కుక్షింభరుఁడుగాని కూటికిగోయఁడు
కామాతురుం డర్థకాంక్షఁ బడఁడు
వెలిచవుల్గాను కాంత వెరువదు నిందకు
నీతకు మిక్కిలీలోతు లేదు

పాపశీలునకు దయాపరత్వము లేదు
వెఱ్ఱివానికి సాధువృత్తి లేదు

గీ. మద్యపాయికి ననరాని మాటలేదు
గ్రామ్యునకుఁ గల్గ దెందు నాగరికముద్ర
తప్పెఱుంగకపోవఁ డుత్తమకులజుఁడు. రా

సీ. జనసమ్మతములేని పని సేయఁగూడదు
చలముకూడదు కార్యసాధకునకు
గుట్టుపోవిడిచిన గిట్టుఁ బెద్దఱికంబు
దుర్వ్యయపరుఁడైనఁ దొలఁగు మిసిమి
ఘనతృష్ణ పెరిగిన మునుపున్నది నశించు
నోరుచేటుఁగోరుఁ జేటొందుఁ దనకు
దుడుకు సేయఁగరాదు దూరంబు చూడఁగాఁ
బట్టినపని కడముట్టవలయుఁ

గీ. తెలివిచాలని పని సేయఁ గలుగుఁ గీడు
అడుగవచ్చిన లేదను టనుచితంబు
దుర్జనులకొలఁది యెఱుఁగుట దొడ్డతనము. రా

సీ. మరణంబు మేలగు మానము జెడుకంటెఁ
గొంచెమైనను బంచి కుడువ మేలు
తనవిత్తహాని కోర్చినపూటపడవలె
హితవున్న చోట నప్పీయఁ దగదు
విత్తంబు చాలని విభవంబు కొఱగాదు
కుడువఁ బెట్టఁగరాదు కుందనంబు

రామలింగేశశతకము.

ఆలస్య మొనరింప నమృతంబు విషమౌను
తగవుదప్పినమాటఁ దలఁచరాదు

గీ. వదలవలయు నృపోపద్రవంపు వృత్తి
విడువవలయును మూర్ఖపృథ్వీతలేంద్రుఁ
ద్రోయవలయును గపటబంధువుల మైత్రి. రా

సీ. దైవంబు కృపలేక తనుబ్రోవనెవ్వరు
మోహ మగ్గలమైన మొనయుఁ గీడు
ఒంటమిఘునమైన నూరనుండఁగరాదు
చింత వెగ్గలమైనఁ జిక్కు మేను
గర్వంబులావైన గల్గుఁ బరాజయం
బాశ హెచ్చైన సౌఖ్యమునశించు
బలము తక్కువయైనఁ బైబట్టుబరువగు
సంచార ముడిగిన సడలుశక్తి

గీ. స్థలమునిడిచిన మిత్రుఁడే శత్రుఁడగును
తిండి మేరదొలంగినఁ దెవులుముంచు
ముదిసి పెండ్లాడఁ జూచిన ముప్పుఁగట్టు. రా

స. పాపాత్మునకుఁ బారుపత్య మియ్యఁగరాదు
చాలనిపనికిఁగాల్చాచరాదు
తప్పుసేయనివాని దండింపఁబోరాదు
చేసిన సుకృతంబుఁ జెప్పరాదు
పలుగాకివానితో భాషింపఁగారాదు
చెడ్డవానికి మేలుసేయరాదు

ఆడాయమెఱుఁగని యప్పుసేయఁగరాదు
పలుగురితో ద్వేషపడఁగరాదు

గీ. పరుల ధనసంపద కసూయపడఁగరాదు
తనదులేమికి ఖేద మందంగరాదు
సాధువర్తనలివిగదా చర్చసేయ రా

సీ. కానున్న పనికిఁ జంకలువైచుకొనరాదు
గడిచినవెత దుఃఖపడఁగరాదు
అగపడ్డ ఫలముల కాసింపఁగారాదు
నరనాథు మన్నన నమ్మరాదు
కలిసి తెలియరాదు తెలిసి కలియరాదు
గురిగానిమాట యూకొనఁగరాదు
తప్పివచ్చినచోటఁ దాల్మి సేయఁగరాదు
ముద్దుచెల్లనిచోట మురియరాదు

గీ. ఇందుముఖులకు నధికార మీయరాదు
అదునుకందిన ఫలమల్ప మనఁగరాదు
సాధువర్తన లివిగదా చర్చసేయ. రా

సీ ఇల్లుఁజూచినఁదోఁచు నిల్లాలి శుభవృత్తి
కలవిద్య లగపడుఁబలుకఁబడినఁ
గొలను లోతుగఁదీయ జలములో తేర్పడుఁ
జేలపంటలు కోయ్యకాలె తెలుపుఁ
బ్రజల పొంకముఁ దెల్పుఁ బ్రభుధర్మపాలన
సుముఖతభావంబు సొంపుఁ దెల్పుఁ

రామలింగేశశతకము.

భాండశుద్ధతఁ దెల్పుఁ బడతి నైపుణ్యంబు
కూఁతురు ప్రకటించు మాత గుణము

గీ. కవితనేరుపు యతిఁగూర్పుకైపె తెలుపు
నిట్టి బహువిధధర్మంబు లెఱుఁగునతఁడె
యింగితజ్ఞానశాలి మహీస్థలమున. రా

సీ. ఎరువు నిత్యంబౌనె యిల్లౌనె పందిలి
యిల నెండమావులు జలములౌనె
పసపు డిల్లాలౌనె వాపు బలంబౌనె
కులట తనూజుండు కొమరుఁడౌనె
మెఱుపుదీపంబౌనె మేఘంబు గొడుగౌనె
స్వాంగవాద్యంబు తూర్యంబు లౌనె
కత్తితల్లడయౌనె కలయర్థంబౌనె
నెను— ముక్కాలిపీటయగునె

గీ. కానివస్తువుఁ బట్టెడు కాంతచేతఁ
బెనఁగుమాత్రంబె కాని లభించదేమి
దానికోడఁబడఁ డింగితజ్ఞానశాలి. రా

సీ. ముంజేతి కంకణంబున కద్దమేటికి
తంగేటిజుంటికిఁ దాపయేల
వెలికాటుగ్రమ్మఁ గూరలు చవుల్గాననేల
పరులెన్న నేల స్వభార్యగుణము
కొడ్డదియననేల దొరదాల్చు రవణంబు
గోఁచిఁ బెట్టినలేమి దోఁచకున్న

జవ్వాది యలఁదినఁ జంక లెత్తఁగ నేల
విధవకుఁ దలసుబ్బు వెదుక నేల

గీ. వెఱ్ఱితనమున్నఁ జేష్టల వికృతులెల్లఁ
దేటపడుఁగాక వాక్రుచ్చి తెలుప నేల
గృహిణిలేకున్న గృహసౌఖ్య మెన్న నేల రా

సీ. ఏనుఁగః నిచ్చిన దానకళానిధి
కంకుశం బిమ్మట యాఘాళంబె
కథితసాలంకృత కన్యాప్రదాతకు
వరదక్షిణయొసఁగ వానికెంత
యర్థికి నూటపదార్లిచ్చుదాతకు
బత్తెంబొసంగు టేపాటిమాట
గ్రామంబొసంగిన ఘనదానశీలున
కిల్లుగట్టించుట యెంతవింత

గీ. నిఖిలభువనావనైక నిర్నిద్రమతికి
నీకు నర్పించు టేపాటినిపుణవృత్తి
కాన నన్నాదరించు సౌఖ్యముగ నిపుడు. రా

సీ. పిడికెడు ధర్మంబుఁ బెట్టనియతఁడెట్లు
కామితార్థములీయఁ గాంక్ష సేయు
సంధ్యమక్కఁ బఠింపఁ జాలనియతఁ డెట్లు
క్రత్వనుష్ఠాన సంగతికినోపుఁ
దండ్రికి మృతతిథిఁ దప్పించు నతఁడెట్లు
షణ్ణవతిశ్రాద్ధ సరణికోపుఁ

రామలింగేశశతకము.

దప్పికి నీళ్ళీక తరుమువాఁ డెటువలె
నెలమి నిష్టాన్న సంతృప్తిఁ జేయు

గీ. నింగితజ్ఞాన మించుక యెఱుఁగలేక
యాచకజనంబులెల్ల దురాశచేత
హీనమనుజుల యాచింతు రంతెకాక. రా

సీ. కరువేమిసేయు భుక్తము రుచింపనివాని
నామయం బమితాశి నేమిసేయు
ఘనధైర్యనిధిని శోకంబేమి సేయును
కష్టమేమి యొనర్చుఁ గర్మనిగతుఁ
దృష్ణబాధంచునే స్పృహఁదొలంగినవాని
హితవు నోర్చని ప్రియం బేమిసేయు
మెళుకువగలవాని నళుకేమి గావించు
నెగ్గు మానవిహీను నేమిసేయు

గీ. మృతికి రోయని నరు మృత్యు వేమిసేయు
నీమ మెడలినవానిఁ గీడేమిసేయు
నింగితజ్ఞుని నౌరథౌత్య మేమిసేయు. రా

సీ. పొరుగూరికేగినఁ బోవునే దుర్దశ
కాదె పెండిలి సన్నికల్లుదాపి
డొంకలో డాఁగ బిడుగుపాటు దప్పునే
కాలొడ్డ నిలుచునే కాల్వఝరము
శంఠితంబొనె యొక్కొఁడు దుష్టఁ గ్రతుయత్న
మింకిపోవునె యనావృష్టి జలధి

ధవుఁడు పిన్నైన వైధవ్యంబుదప్పునే
మనఁడె దీర్ఘాయువు మందు లేమి

గీ. సూర్యుఁ డుదయింపఁ జెడునె గుహాతిమిరము
తాళమెత్తుకపోవ మందసములోని
విత్తమలపడకుండునే వెచ్చమునకు. రా

సీ. భయపలాయనునకుఁ బ్రతిశుక్రభయమేల
త్రాఁడుఁ ద్రెంపఁగ ముహూర్తంబులేల
దొంగసాని చెరఁబోవఁ దొత్తింట నిలుచునే
చలువ లెక్కినను భైషజ్యమేల
మద్యపానము సేయ మడివస్త్రమేటికి
మొదలుబోవఁగ వడ్డి ముట్టుటెట్లు
పదవిహీనునకును బైఁగ్రొక్కులేటికి
నయనహీనున కంజనంబులేల

గీ. బండిఁగొన నేమిటికి లేకిపరక బెత్తఁ
బారిరా మెచ్చనేటికిఁ బౌరుషంబు
ఎతనేటి కాపోశనం బెంగిలికిని. రా

సీ. మనుజు నిద్రాహాని మత్కుణం బెఱుఁగునే
యెఱుఁగునే వాయసం బెద్దునొప్పి
మధుపానమత్తుఁ డుగ్గలిసేవ యెఱుఁగునే
కంటివేదన మశకం బెఱుఁగునె
పేనెఱుంగును పెడతలకండూతి
వృషణదుర్వ్యథ చీమ యెఱుఁగుటెట్లు

తనభార్య విరహవేదన జారఁడెఱుఁగునే
మృగయుం డెఱుంగునే మృగముబాధ
గీ. యెఱుఁగునే యల్లుఁ డత్తవారింటిలేమి
ప్రజలకష్టము నిర్దయప్రభు వెఱుఁగునె
యెఱుఁగ రింతియకాక పరేంగితంబు. రా

సీ. ప్రజయార్తి యెఱుఁగని ప్రభువు దూరమువెళ్ళి
వచ్చెనేమచ్చోటఁ జచ్చెనేమి
యపకీర్తిభాజనుం డైనట్టి తనయుండు
పుట్టెనేమి యతండు గిట్టెనేమి
దర్శనంబీయని ధరణీశ్వరుండింట
నుండెనేమి చితాగ్నిఁ బండెనేమి
బహుజనద్వేషియౌ ప్రభువన్యరాష్ట్రింబు
లేలెనేమి విపత్తిఁ దూలెనేమి
గీ. పతికి హితవాచరింపని పద్మగంధి
చెంతలవసించెనేమి నశించెనేమి
యిట్టివాగల సౌభాగ్య మెందుకొఱకు రా

సీ. కీడేమిచేసెఁ జిక్కిన బక్కకాకికి
ఫణికేమి భేకంబు బాధపరచెఁ
బులికేమి యపరాధమునటించె ధేనువు
చిమ్మటకగ్గేమిచేసెఁ జీర
నేరమేమియొనర్చెఁ గీరంబు పిల్లికి
దంతకశ్వంబేమి దోసఁగుఁజేసె

నొచ్చె మేమియొనర్చె నోగుగాలికి దీప
మెరగలి కడవేమి యొగ్గొనర్చెఁ

గీ. జీడపురువుకు నెగ్గేమిచేసెఁ జేను
ఖలుఁడు కీడొనరించు నిష్కారణంబు
సజ్జనపరంపరలకెల్ల జగతియందు. రా

సీ. పాత్రసంయోజన ప్రతిభ గల్గినఁగాని
ధనమొసంగినఁగాడు దానశాలి
కర్తవ్యతా వివేకంబు గల్గినఁగాని
గడ్డంబు నెరసినఁగాడు పెద్ద
సముచితాచారంబు సంగ్రహించినఁగాని
చదువుమాత్రమె కాడు సద్విజుండు
న్యాయమార్గంబున నడువనేర్చినఁగాని
పదుగురు సేవింపఁ బ్రభువుగాడు

గీ. విమలతరమైన సరసవివేకబుద్ధి
శిష్యసమితికి బోధఁ జేసినను గాని
దేశికుఁడుగాడు మంత్రోపదేశమాత్ర. రా

సీ. అఖిల జనద్వేషి యగువానికడఁ జూడ
జాతకసిద్ధాంత చర్చయేల
దర్శనంబీయని ధరణీశ్వరుఁడు పాప
నిర్భీరుఁడనుచు గణింపనేల
వేఁడిన మోము వెల్వెలఁబోవు దొరకీవి
పసలేదటంచును బలుకనేల

వెలిచవుల్ మరగిన విభుఁడు స్వకాంతఁ గ
న్నడజేసె నంచును నుడువ నేల

గీ. పాపకర్తునిపై రాజ్యభరముఁ బూన్పఁ
ప్రజల కెగ్గగునని వచింపంగ నేల
యెఱుఁగ రింతియకాక పరేంగితంబు. రా 65

సీ. అల్పునితోనైన నధికునితోనైనఁ
జెలిమిఁ గావించినఁ జేటువచ్చు
గోరంతవాఁడైనఁ గొండంతవాఁడైనఁ
బగకు సర్వాండు నృపాలవృత్తి
విద్యాధికుండైన విత్తాధికుండైన
సజాతకులునితో నంటఁదగదు
ధనమెంతగల్గినఁ జనువెంతగల్గిన
గర్వమొందకయున్కి కార్యసరణి

గీ. యిట్టినయమార్గ మెఱుఁగక యిచ్చవచ్చి
నట్లు చరియించువానికి హానివచ్చు
నాడికలుగల్గు నిదినిక్క మరసి చూడ రా 66

సీ. అప్పుదీరచనైన నపహరించఁగనైనఁ
దలఁచువానికిని బల తంబువలదు
పరగటితట్లైన భద్రదేహమైనను
ద్యాగశీలునకు లక్ష్యంబుగాదు
అధికాశగలవాని కల్పసంతోషికి
గణ్యంబుగాకుండుఁ గనకశిఖరి

నాథుండు రక్తుఁడైన విరక్తుఁడైనను
దరుణికేమిటికి సౌందర్యరేఖ

గీ. పరమహితుఁడైన మిక్కిలి పగతుఁడైన
నొక్కతీరుగఁ గన్పించు చుండుగాదె
చెరుపఁ దలఁచినయట్టి దుశ్శీలునకును. రా

సీ. పుణ్యనదీజలంబులు నిషిద్ధములౌనె
యొకఁడు తన్నెలుఁగ నుమియుమాత్రఁ
బెక్కుభూసుర లొక్కచోట్ల దీవింపంగ
నొకఁడు తుమ్మిన శుభం బొదవకున్నె
బహుశుభగ్రహ దృష్టి బలముగల్గినచోట
నొకక్రూరదృష్టి కీడొసఁగునెట్లు
ప్రబలషోడశకళా పరిపూర్ణచంద్రుఁడొ
క్క కళంకమున మోదకరుఁడుగాడె

గీ. గుణము బహుళంబు దోషంబు కొంచెమైనఁ
గొదువఁజెందకయుండు నెక్కువగుణంబు
తారుమారైన నదియె పద్ధతిదలంచ రా

సీ. లవణాబ్ధిమాధుర్యము వహించునే నదీ
మధురోదకముల సంప్రాప్తివలన
ఘనవిస్ఫులింగ భీకరదవాగ్ని జ్వాల
లారునెచుళుకోదకాప్తివలనఁ
గతక మొక్కటిరాచి కలుషమాత్రంబున
నేటిలోనిజలంబు తేటపడునె

యభిహత సర్వాంగుఁడౌ మానవునిజిహ్వ
ననహాతుఁ జొనుప సౌఖ్యంబుగనునె

గీ. ప్రబలపాతకపూర్ణుఁ డల్పంబు సుకృత
మునను శుద్ధుఁడుగాకుండు ననుటనిక్క-
మాడుఁ గాకేమి యిచ్చకం బనృతవాది రా 69

సీ. గోవధఁ గావించి గోరోజనంబు రో
గార్తులకొసఁగఁ బుణ్యాత్ముఁడౌనె
ఫలశాఖిఁబడమొత్తి ఫలము లేరించి భూ
సురులకర్పించిన సుకృతియౌనె
నిండుతటాకంబు ఖండించి చేపలు
మత్స్యభుక్కులకంప మాన్యుఁడౌనె
గుడి గట్టియిటుకలుఁ గూరిచి తులసి తి
న్నెలు రచించినఁ బుణ్యనిలయుఁడౌనె

గీ. ప్రబలపాతకపూర్ణుఁ డల్పంబుసుకృత
మునను శుద్ధుండుగాకుండు ననుటనిక్క-
మాడుఁ గాకేమి యిచ్చకం బనృతవాది రా 70

సీ. పతి వధూటిని భంగపరుపంగఁ దలఁచిన
నెన్ని నేరములైన నెన్న వచ్చుఁ
బ్రభువుఁగొల్చిన వాని భంగింపఁ దలఁచిన
నెన్ని నేరములైన నెన్నవచ్చు
నరునకుఁ దననోట నాలుకగలిగిన
వింత దేశంబు లెవ్వియును లేవు

తనలోఁ బ్రయోజకత్వము గల్గియుండిన
నాశ్రయించఁగ నెందరైనఁ గలరు

గీ. తనయెడల సాధుభావంబు దగిలియున్న
సాధుజను లెందరైనను జగతిఁగలరు
మంచిదగునూరు తననోరు మంచిదైన. రా

సీ. మందుమాకిడి గండమాడ మాన్పఁగలండె
చక్కఁజేయఁగలండె నక్కమోరు
వ్రేలివంకరమాత్ర వీగ నెత్తఁగలేడు
కుదురుసేయఁగలండె గూనువీపుఁ
ద్రోయఁజాలఁడు కుక్కతోకవంకరమాత్ర
మేటివంకలుదీర్ప నెవ్వఁడోపుఁ
దనవారియొచ్చెంబుఁ దానె తీర్పఁగఁజాలఁ
డొరులయొచ్చెముఁ దీర్ప నోపునెవఁడు

గీ. దైవకృతమైనవంకరఁ దలఁగఁద్రోయ
వశముగాకుండఁ గద యెంతవారికైనఁ
బొరలుఁగాక నహంకారమునవరుండు. రా

సీ. జీలుగుబెండ్లచేఁ జెవులు బెంచఁగ నేర్చుఁ
గూర్చ నేర్చునె రత్నకుండలములు
తంతువుల్పెనచి సూత్రమురచించఁగ నేర్చుఁ
దెచ్చునే హారమౌక్తికచయంబు
సాధకుల్గూడియాడ సాము సేయఁగ నేర్చు
నొనగూర్పఁగలఁడె భండనజయంబుఁ

బడరానిపాట్లను బడుఁగాక యనయంబుఁ
    బడయఁగలండె సంపత్సమృద్ధి

గీ. నీకటాక్షప్రసాదంబు లేకయున్న
ఫలముఁ జెందంగ నేర్చునే పౌరుషంబు
పొరలుదాని నెఱుంగక బుద్ధిజడుఁడు. రా 73

సీ. దాసికిదండంబు తలగొఱిగించుట
    చెలికానిశిక్ష భాషింపకునికి
భార్యకుదండంబు పడకకు వెలిచేత
    విబుధదండము గారవింపకునికి
అపకారిఁ గొట్టుట యుపకృతిసేయుట
    తామసిదండంబు తాల్మిచేత
గర్వాంధునకుశిక్ష గణియింపకుండుట
    ధనవంతునకుశిక్ష తిప్పఁగొనుట

గీ. ఇట్టి నయమార్గమెఱుఁగక యిచ్చవచ్చి
నట్లుజరియించువానికి హానివచ్చు
నాడికలుగల్గు నదినిక్క మరసిచూడ. రా 74

సీ. ఋణశేషమున్నను రిపుశేషమున్నను
    వహ్నిశేషం బున్న వచ్చుఁగీడు
భుక్తివధూజనసక్తి నిద్రాసక్తి
    యగ్గలంబైనఁ గీడావహిల్లుఁ
గుత్సితాత్మునితోడఁ గోపిజనముతోడఁ
    గొండికవానితో గోష్ఠివలదు

అర్భకపశుమందిరాంగ రక్షణయందు
నేమరుపాటొంద నెగ్గుఁ జెందు

గీ. నిట్టి నయమార్గ మెఱుఁగక యిచ్చవచ్చి
నట్లు చరియించువానికి హానివచ్చు
నాడికలుగల్గు నిదినిక్క మరసిచూడ. రా

సీ. అరుత ముత్యపుసరు ల్గూరికి వైచినకోతి
చెవి కెంపుసొకట్లు చిదుమకున్నె
గడ్డంబువపనంబుఁ గావించు మంగలి
కొంటెవెట్టునె తల గొఱిగి వేత
నట్టింటిలోఁ గాలు వెట్టిన శునకంబు
జారచుర గొందిల్లుఁ జొరకయున్నె
కంచంబు ముంతయుఁ గైకొన్న చోరుండు
పూజించునే దేవపూజపెట్టె

గీ. కరణములసొమ్ముఁ గైకొనఁ గాంక్షఁజేసి
శ్రోత్రియులద్రవ్యములు దేరిచూడకున్నె
పాపనిర్భరుఁడైన భూపాలకుండు. రా

సీ. కాకోదరవిషంబు కాలిపై సోకిన
నవయవంబులకెల్లహానివచ్చు
వహ్నికణం బొకవాడపై సోకిన
గ్రామనుశేషంబుఁ గాల్చిపుచ్చు
నలివేణియొకవాడు వెలిచవుల్గరగినఁ
దొలఁగును నూరునోములఫలంబుఁ

జీడపుర్వాక చెంతఁ జేని పైపోకిన
సరిపుచ్చివైచును సస్యమంత

గీ. చెడుగొకఁడు సంభవించినఁ జెడ్డుఁగులంబు
వీనికి నిదర్శనంబు దశాననుండుఁ
గౌరవాధీశ్వరుండును గాదెజగతి. రా 77

సీ. చెలకుపిప్పికిమూగు చీమలభంగిని
వ్యాఘ్రంబుతోనుండు వడదుపోల్కి
నెంగిలిఫుల్లైన నెనయుకాకులరీతి
గోప్యాంగములమూగు కొణుసులట్లు
శవమునైఁ గదిసిన జంబుకంబులమాడ్కి
మలముపైమూగు నీఁగలవిధమునఁ
గోరింతపొదలఁబై కొను నుష్ట్రములలీలఁ
గాటిలోఁ బొరలాడు ఖరములట్లు

గీ. కటికి చీఁకటిఁ దిరుగు ఘూకంబుపోల్కిఁ
గుళ్ళుతిత్తికిఁ గవిసిన కుక్కవలెనె
దుష్టప్రభు ననుసరింతురు దుర్జనములు. రా. 78

సీ. పరునితో రమియించు భార్యఁ గూడుటకంటె
మలినదాసీసంగమంబు మేలు
అనికోహటించు సైన్యాధిపత్యముకంటె
గోపాలకత్వంబు కొంత మేలు
పరులఁ బీడించిన ప్రాభవంబునకంటె
నందమైతోఁచు భిక్షాటనంబు

మనవిఁ జెప్పఁగలేని మంత్రిత్వమునకంటె
ఘనముగాదే సూపకారవృత్తి

గీ. తనదు చెల్లెలి దొడ భూధవునకిచ్చి
యాతనివల్లను సిరిఁగాంచు నంతకంటె
సారమైలోఁచుఁ గొండదాసరితనంబు. రా

సీ. అంకుబోయినకాంత బొంకు శంకించునే
కత్తియేమఱ్ఱునే కన్నగాడు
మగనిఁ దిట్టినచాన మఱఁది మన్నించునే
యమ్మఁడే యిలు భార్య నమ్ము తఁడు
జ్ఞాతిఁ బ్రోవనివాఁడు లాతిఁ బోషించునే
యిలుగొన్నదొర మాన్యమిచ్చువాఁడె
వెలఁబట్టుసుదతికిఁ గలుగునేమోమోట
వెరచునే చలపాది వెచ్చమునకుఁ

గీ. ప్రభువు దుర్ణయవృత్తికిఁ బాలుపడిన
భటుఁడు దుర్ణయవృత్తికిఁ బాలుపడఁడె
యెఱుఁగ రింటియొగాక పరేంగితంబు. రా

సీ. శునక మైథున మప్పు చూలధికారంబు
లాద్యంతసౌఖ్యకష్టాస్పదంబు
లధమాధముండు నిష్టాన్వితుండుఁ బ్రవాసి
జీవన్మృతులువీరు క్షితితలమున
సదుపదేశము తపోమితభుక్తులగువారి
కాద్యంతసౌఖ్య కష్టాస్పదంబు

శివలింగకృతితటాక వనప్రతిష్ఠలఁ
బ్రబలువారలు చచ్చి బ్రదుకువారు

గీ. తనదుదేహార్తికంటె సజ్జనులపీడ
యధికమై తోఁచుఁగద సజ్జనావళికిని
నొనరుచునుగీడు తనచేటుకోర్చిఖలుఁడు. రా 81

సీ. తొంగుండ మంచంబు దొర లేదనికృశింప
బంటునకబ్బునే పట్టుపరుపు
దొరసాని కోకవల్లె దొరకదంచుఁ గృశింపఁ
దొత్తుకుఁ గల్గునే తొగరుచీర
యంబటి కుప్పబ్బదని కృశించెడివాఁడు
వాంఛసేయునె పిండివంటలకును
గంపల నొజ్జలే కాలంబు గడుపంగ
నూఁకబియ్యంబు శిష్యులకుఁ గలవె

గీ. ఇంగితజ్ఞప్రవారమాత్మలో నించుకయిన
నూహసేయక కలిఁబోయ నుట్లవంకఁ
జూచుచుండెదరజ్ఞాలి క్షోణియందు రా 82

సీ. నగవుమార్దవము దంతములుదోఁచకయున్కి
మనసు నొవ్వకయున్కి మాటనేర్పు
ఎలమి రిక్తులదాత హింసించకుండుట
దానసౌష్ఠవము పాత్రం బెఱుఁగుట
జనరంజనముచేత ధనముఁ గూర్చెడినేర్పు
మొగమోట విడుచుట తగవునేర్పు

అగపడనీని మంత్రాలోచనము నేర్పు
తరియెఱుంగుట రిపుఁ జెరుపు నేర్పు

గీ. శక్తి బొగడించుకొను నేర్పు సహనముద్ర
మెచ్చరించుట పనులు సేయించు నేర్పు
మాన మన్న్యుల యచ్చంపు మాట నేర్పు. రా

సీ. ఊహించుచుండు సామోపాయ మొక్కచే
సమమైనయెడ మైత్రి సలుపునతఁడు
ఊహించుచుండు దానోపాయ మొక్కచే
బలవంతు లోకువ పరచునతఁడు
ఊహించుచుండు భేదోపాయ మొక్కచే
చెరుపదలంచు దుశ్శీలు డతఁడు
ఊహించుచుండు దండోపాయ మొక్కచే
పరధనాపేక్షచేఁ బ్రదుకునతఁడు

గీ. చతురుపాయప్రయోగ విజ్ఞాననిధులు
మంత్రులెఱుఁగంగ వలెనీని మర్మ మెల్ల
వ్యత్యయము సేయఁ గార్యంబువగుసదప్పు. రా

సీ. పెట్టిపోసిననాడె చుట్టాలచేరిక
కలిమిగల్గిననాడె కాంతవలపు
సేవఁ జేసిననాడె క్షితినాథుమన్నన
వయసుగల్గిననాడె వనితరక్తి
విభవంబు గలనాడె వెనువెంటదిరుగుట
వడియున్ననాడె మావారలనుట

పోరిమిగలనాఁడె పొరిగింటి పోరట
మగుడింప గలనాఁడె తగవు నూటి

గీ. ఆత్మశక్తి దొలంగిన యవసరమునఁ
దనకు నెవ్వరుగానిది తథ్యమరయ
బలిమి చెడ నవయవంబులె పనికిరావు. రా 85

సీ. ప్రార్థించు నొకవేళ పామసాహుల్కైన
నతిదైన్య యాచ్ఞా సమాగమంబు
సిద్ధించునొకవేళ సిద్ధాంతవేత్తకు
మనుజేంద్రు సభలోన మాటతప్పు
సమకూరునొకవేళ జమునంతవానికి
ప్రబలసంగ్రామ పరాజయంబు
లభియించునొకవేళ విభవాధికునకైనఁ
బృథులదారిద్ర్య సంపీడనంబు

గీ. గర్వమొందుటతగని దొక్కటియెగాక
యెంతవారికి నొకవేళ నెగ్గువచ్చుఁ
బ్రతినబల్కఁగఁ జెల్లునే బ్రహ్మకైన రా 86

సీ. పరపీడనముకంటెఁ బాతకంబెయ్యది
సత్యమాడుటకంటె సరణియెద్ది
అతిథిపోషణకంటె నాచారమెయ్యది
పరవిద్యకంటె సద్వస్తువెద్ది
పుణ్యశీలముకంటె భూషణంబెయ్యది
కృతమెఱుంగుటకంటె మతమదెద్ది

తాలిమికంటె నుత్తమగుణంబెయ్యది
తామసంబునకంటె దౌష్ట్యమెద్ది

గీ. న్యాయపద్ధతికంటె సన్మార్గమెద్ది
పౌరుషోత్సర్జనముకంటె బన్నమెద్ది
దైవతంబెద్ది నీకంటెఁ దలఁచిచూడ. రా

సీ. ఆరగింపంగ యోగ్యము గాకయుండునె
సైత్యకృ. బిరుసైనఁ బనసపండు
మాధుర్యమెడలునే మామిడిపంటికిఁ
దొడిమి పట్టినజీడి తొడరుమాత్ర
గేదంగివిరివాళి గీలింపకుండురే
యగ్రభాగమున ముండ్లలుమాత్ర
అఖిలాంగసీమ నొయ్యారంబు తిలకించు
నతివకువాల్జన్ను లనఁగ నేమి

గీ. గుణముబహుళంబు దోషంబు కొంచెమైన
కొదువ జెందకయుండు నెక్కుడు గుణంబు
తారుమారైన నిదియెపద్ధతి దలంప రా

సీ. చెరువులోనీరు నిల్చినపాన యోగ్యమా
నదివార్ధిజేర్చఁ బానర్హమౌనె
యుదకమల్పంబైన యూబిలోఁబడుచేప
చెరువునిండినవెన్కఁ జిక్కునెట్లు
రణాయు ధాండంబు చట్టిడౌనోర్చిన
నవయంగఁజేసిన నల్పభుక్తి

వహ్ని యల్పము దీనివలన నేమనఁగూడ
దదియు రాజింప వీడంత గాల్చు

గీ. శాశ్రయింపంగఁ దగినచో టరివధింపఁ
దరుఫలాపేక్షకోర్కి యాథార్థ్యమునకు
వస్తుతత్వంబుఁ బరికింపవలయుఁ బ్రౌఢ. రా 89

సీ. శ్రీవైష్ణవుఁడు ముడ్డిఁ జెరువులోఁ గడిగిన
నదియు సదాచార మనఁగఁ దగునె
సోమయాజి సుతుండు శునకంబుఁ జంపిన
నది న్యాయపద్ధతి యనఁగఁ దగునె
పగసేడసము రాజ గురువుగారొనరింప
నది సానువర్తనం బనఁగఁ దగునె
పౌరాణికుం డుల్లిపాయ భక్షించిన
నది నిషేధంబు గాదనఁగఁ దగునె

గీ. ఛాందసుం డొక్కరుఁడు మలోత్సర్జనంబు
సేయఁబోవుచు శివునిదర్శించెనేని
యతని సద్భక్తుఁడని కొనియాడఁ దగునె. రా 90

సీ. నివ్వాళిపక్వంబు నృపునకుఁ బట్టిన
కాంత యొప్పునె నిషేకంబునకును
మకరాంక కేళిచే మనసురంజిలఁ జేయు
నువిదయొప్పునె మల్లయుద్ధమునకు
దుక్కినాగటిముక్కఁ జెక్కు వడ్రంగికిఁ
గలుగునే మేడలుగట్టు నేర్పు

సాదాపని మెఱుంగు జాడఁ గాంచుసానారి
కుందనంబున మణుల్ గూర్చఁగలఁడె
గీ. ఫుక్కిటి పురాణములఁ బ్రొద్దుఁ బుచ్చునతఁడు
చాలునె పురాణములువిప్పి చదివిచెప్ప
నెఱుఁగ రింతియగాక పరేంగితంబు. రా 9

సీ. కుడుచువేళలఁ జిత్రగుప్తుల కిడినయ
ట్లీనాముదారుల కిచ్చు నేర్పు
ధాన్యంబు కొలవేళ దాసర్ల కిడినయ
ట్లీనాముదారుల కిచ్చు నేర్పు
పనయెత్తుచో లేకి పరకవైచినమాడ్కి
నీనాముదారుల కిచ్చు నేర్పు
గీ. గలుగు నూరూర గ్రామాధికారులకును
ప్రభువుల దురాత్మచే నకారణమెవచ్చు
వాని లుబ్ధాకగముగాఁగ వార్తవినరు. రా 92

సీ ఇల్వలుం డిష్టాన్న మిడఁడె భూసురుల క
ధ్యయనంబు లేదె దశాస్యునకును
దుర్యోధనుఁడు విప్రవర్యులఁ బ్రోవఁడే
కాలనేమికి జపగరిమ లేదె
బాణున కీశ్వర పదభక్తివెత్తియే
నహుషుండు వైభవోన్నతిఁ గనండె
బలి దైత్యునకు దానపటిమంబు తక్కువే
వృత్రుండు విక్రమాన్వితుఁడుగాఁడె

గీ. నాశమొందరె దుర్వర్తనమునవీరు
హృదయశుద్ధత లేకుండెనేని జనులు
ఎంతసుకృతంబుగల్గిన నెందుకొఱకు. రా 93

సీ. చేరువపగయును దూరపుమైత్రియుఁ
గావించెనేనియుఁ గార్యహాని
స్వనృపుతో వైర మన్యనృపుతో మైత్రత
యొనరించెనేనిఁ గీడొదవనున్నె
త్యాగమ్మునకు నాత్మభోగమ్మునకు రాని
విత్తార్జనంబుఁ గావింపనేల
బాసకులోనైనఁ బ్రతిభాషలాడిన
పొలఁతితో వాదింపఁ బోవఁదగదు

గీ. ఇట్టి నయమార్గ మెఱుఁగక యిచ్చవచ్చి
నట్లుజరియించువానికి హానివచ్చు
దానికొడఁబడఁ డింగితజ్ఞానశాలి రా 94

సీ. అగ్రహారములు నామావసిష్టములయ్యె
మాన్యంబు లన్నియు మంటఁగలిసె
భత్యంబునకుఁ గొంటె పడికట్టు దప్పెను
బుధజనంబుల రాకపోక లుడిగె
వర్షాశనంబులు వరదపాలైపోయె
మలవతీలను ప్రజల్ మాసిచనిరి
నసియించిపోయె వంటరులుఁ దురుష్కులు
గజతురంగములు తొకట్టువడియె

గీ. ధార్మికస్థానముసకట్టి తళ్ళుబుట్టెఁ
గఠినచిత్తుని రాజ్యాధికారిఁ జేసి
యింత పీడించితివి సత్కవీంద్రకోటి. రా 95

సీ. ఉభయసంధ్యలనిద్ర యుచ్ఛిష్టసంగ్రహం
బవసనశయన దిగంబరతులు
గ్రాసాతిరేకం బకారణహాసంబు
చరణద్వయాల్ప సంక్షాళనంబు
పరవధూపరవిత్తహరణాభిలాషయు
సాంగవాద్యమును ద్యూతాభిరతియు
మలినాంబరత జానువులు వక్షాళిఁ జేర్చుట
యవనిలేఖనము దంతాల్పపూజ

గీ. పలుమరుమియుట దుశ్శీలభాషణములు
మొదలుగాఁగల దుర్గుణంబుల నటింప
శ్రీనివాసునికైనను సిరిదొలంగు. రా 96

సీ. సూర్యుండు తన శీతాంశువులఁ బోఁదరిమినఁ
గలుగవేగుహలు చీఁకట్లుడాగ
జంఝూనిలము దాడిసలుప దీపమునకుఁ
గలుగదే వసియింపఁ గలశ మొకటి
వని సాళువంబు గువ్వను బాఱఁ దరిమినఁ
దరుకోటరము లేదె దానిఁబ్రోవ
గరుడుండు వెనుచనఁ గాకోదరమునకుఁ
గలుగదే వల్మీకబిలము నొకటి

గీ. ప్రబలుఁడగు వాఁడు దుర్బలుఁ బాఱఁదరుమ
దైవ మొకపాఱిపుఁ గల్పింపఁ దలఁచకున్న
పొరలుగాక నహంకార మునసగుండు, రా 97

సీ. గూనమూయంగ మూఁపడువాని గాకను
కలఁడె వానను దటూ కంబుమూయ
నాజ్ఞవెట్టఁగ నర్హు మగుఁగాక మామిళ్ళ
కర్హుమే చిలుకల కాజ్ఞవెట్ట
జెలమలోనీరు డోకులఁ జెల్లఁ దోడఁగా
కబ్ధితో యముఁదోడ నలవియగునె
దాసుని శిక్షింపఁ దగు నేరముండిన
నర్హుమే శిక్షింప నతనిభార్య

గీ. గాఢతరమైన నధికార గర్వతమము
కానఁనీయదుగాక మూర్ఖజ నృపాలు
నిది యసంభావ్య మనియెవ్వఁ డెఱుఁగకుండు. రా 98

సీ. కాశికిమార్గంబు కడవెళ్ళ జూపిరే
యేదిరే తలిదండ్రు లెల్లకాల
మింటింటఁ బెట్టించె నేపుణ్యసతిభిక్ష
మతిథిపోషించిరే యనుదినంబుఁ
దగువులెక్కట్టకును దాపనిర్మించిరే
యత్త బోధించెనే యన్ని పనులు
ప్రతిశబ్దమునకు విభక్తు లేర్పరచిరే
కాలువల్ ద్రవ్విరే కడలిముట్ట

గీ. నెంత నయమార్గములను ననేక గతులఁ
గార్యములుదిద్దుకొనవలెఁ గాకనరుఁడు
జడతవహియింప నదిలోకసమ్మతంబె రా॥ 99

సీ. మాపిలోఫులుపండి మహిమీఁద రాలించి
మొక్కలు మొలిపించుఁ బెక్కుగాను
అ తోఁటలారయినే యనితెచ్చి గూటిలోఁ
పలనాటి తరుచుగా వెలుఁగువెట్టి
కంటకంబులుద్రవ్వి గట్టిగూళ్ళల్లించి
దుక్కులు దున్నింప తోఁటలవును
ఆచందమునసె కన్నంత మాత్రనెతండ్రి
పోషకుఁ డగువానిఁ బోలఁగలడె

గీ. పోషకుఁడు రాజు ప్రజలెల్ల బుత్త్రసములు
వారికన్యోన్య కలహంబు వచ్చినపుడు
ప్రభువరులనీతి సమపక్షపాతరీతి. రా॥ 100

సీ. హరునందుభక్తి విద్యలయందు వ్యసనంబు
శక్తిగల్గినచోట సైరణంబు
గురునందు సద్భక్తి వరగుణంబులప్రీతి
కాంతసత్పురుష సాంగత్యమందు
ఆపన్నజనతార్తి హరణంబునందున
స్వార్జితవిత్తవ్యయాభిలాష
స్వకళత్రమందును సంగమాసక్తిభ
యంబులోఁ గాప వాదంబువలన

గీ. సత్పురుష రత్నములుగార సకలలోక
పూజనీయులు వారలఁ బొగడవశమె
వందనం బొనరించెద వారికనుచు. రా 101

సీ. తనవిత్తమనుచు నమ్మనదేల చనువేళ
కాసైనఁ దనసొమ్ము గాకయుండు
తనవారలనుచు నమ్మనదేల చనువేళ
రమణియే తనవెంట రాకయుండు
తనదేహమనుచు నమ్మనదేల చనువేళఁ
గాయమ్ము తనసొమ్ము గాకయుండు
తనగేహమనుచు నమ్మనదేల చనువేళ
నిముసమైన శవంబు నిలువకుండు

గీ. తనకు నెద్దియుఁ గానిది తథ్యమరయఁ
దానుజేసిన సుకృతమే తనకుదక్కు
పొరలు దానినెఱుంగక బుద్ధిజడుఁడు రా 102

సీ. ధనమున్న నృపవహ్ని తస్కరభయచింత
కునుకు కంటికిరాక కుందుచుండు
ధనహీనుఁడగువాఁడు దారపుత్త్రాదుల
దుర్భరార్తిని నేమి సోచకుండు
పుత్త్రవంతుండైనఁ బురుషాగ్రగణ్యుండు
తన్మృత్యుభీతికిఁ దల్లడిలును
సంతానహీనుఁడౌ జనుఁ డజస్రంబును
గతిలేదటంచును గసలుచుండు

గీ. సౌఖ్యమబ్బునె సంసార జలధిమునుఁగు
జనులకెవ్విధముననైనఁ జర్చ సేయ
నిరుపమానంద వైరాగ్య నిధికిగాక. రా 103

సీ. విన్నవించితి వేమి వృత్తాంత మంటివా
తావకసర్వజ్ఞతకుఁ గొఱంతె
దుర్వారభవదావాగ్నిఁ ద్రోయలేనంటివా
యధికమాయిది హాలాహలముకంటె
బ్రహ్మవ్రాఁతకుమారుఁ బలుకరాదన్న మా
ర్కండేయుఁ బ్రోచుటకల్లవార్త
నాన్యశరణ్యుండ నగుచుఁబట్టినను నీ
వెరులనైఁ ద్రోయంగ నుచితమగునె

గీ. సాధకరుణాకటాక్ష వీక్షణముచేత
సుగుణఖనియైన యడిదము సూరయాఖ్య
మనవ కేరితిఁ దప్పించుకొనఁగవచ్చు. రా 104

సీ. తనమందిరమున నెంతధనంబుగల్గిన
పరధనాపేక్ష యెప్పటికిఁ బోదు
తనకాంతకెంత సౌందర్యంబుగల్గినఁ
బరవధూజనకాంక్ష పాసిపోదు
తనకుఁబాలింప నెంతటిరాజ్యమబ్బిన
నన్యరాష్ట్రాపేక్ష యణఁగి పోదు
తనకెంత యధికారత లభించి యుండిన
నితరాధికారంబు లిచ్ఛగించు

గీ. దుర్నయగుణంబు లివిపాయఁ ద్రోయరామ
దానికిఫలంబు యమసన్నిధానమునను
నేటబడుఁగాక నొరులకుఁ దెలుపవశమె. రా 105

సీ. భయమేలకొండంత పగతుఁడు నాకున్న
మేరువు వంచిన మేటిగలుగ
నాకేలశోక సంతాపంబు ననుగుంద
శీతాంశుమౌళి నాచెంత నిలువఁ
దస్కరభీతికిఁ దల్లడిల్లఁగ నేల
ప్రమథలోకేశుల పాలనిలువ
నగ్నిభీతికి నాకు నలుకుఁజెందఁగ నేల
గంగాధరుండు మాకడవసింప

గీ. ననుమనెంతటి వంతకునైననోర్చి
నమ్మియుంటిని నీప్రాపు నామనమున
బాగకూడఁడవైరక్ష సలుపుమయ్య
రామలింగేశ రామచంద్రపురవాస. 106

శ్రీ రామలింగేశ శతకము

సంపూర్ణము.

శ్రీ రామ లింగేశ్వర శతకము

13335